క్లుప్తంగా

13 నుంచి అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలో ఈనెల 13 నుంచి అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలను బీఆర్ఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్ తెలిపారు. మొదటి బహుమతి రూ.30 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు ఉంటుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

నూతన విద్యా విధానం రద్దు చేయాలి

బజార్‌హత్నూర్: నూతన విద్యా విధానం (ఎన్ఈపీ 2020)ను రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కాంబ్లే విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సంఘం నూతన క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, ఎంపీపీ అజాడే జయశ్రీ, ఎంఈవో శ్రీకాంత్, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బాపురావు, ఆత్మారాం, లింగారెడ్డి, కేవల్‌సింగ్ పాల్గొన్నారు.

చెరువులను కాపాడాలి

ఉట్నూర్: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ఫారెస్టుకు సంబంధించిన నర్సిముల చెరువును సర్పంచ్ భర్త మలవాత్ ప్రేంసింగ్, అతని బావ రాథోడ్ జైవంత్‌రావులు దాదాపు 10 ఎకరాలు కబ్జా చేశారని రైతులు ఆరోపించారు. ఈవిషయాన్ని అధికారులకు విన్నవించినా.. అధికారులు పట్టించుకోలేదన్నారు. వీబీఏ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ ఐటీడీఏ పీవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతులు దినేశ్, భీంరావు, శ్రీనివాస్, ఆనంద్‌రావు, వసంత్‌రావు, తిరుపతి, ప్రకాశ్, గోపి, సోనేరావు, గుమ్ము పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పక్షి దినోత్సవం

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో వివేకానంద స్కూల్‌లో జాతీయ పక్షి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతీ విద్యార్థి తమ ఇంట్లో పక్షుల కోసం ప్లాస్టిక్ డబ్బాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య, కరస్పాండెంట్ ఓరుగంటి ఇస్తారి, ఉపాధ్యాయులు స్నేహిక, సౌమ్య, శేఖర్, ఆర్తి, గజ్జారాం పాల్గొన్నారు.

పుస్తక నిర్వహణ సక్రమంగా చేపట్టాలి

నేరడిగొండ: జీవనోపాధుల ద్వారా వచ్చే ఆదాయాలపై సభ్యులు పుస్తక నిర్వహణ చేపట్టాలని బ్యాంక్ లింకేజీ ప్రాజెక్ట్ మేనేజర్ నరసింహ స్వామి అన్నారు. గురువారం మండలంలోని భవిత మండల సమాఖ్య కేంద్రాన్ని సందర్శించారు. సెర్ప్ ద్వారా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇచ్చిన జీవనోపాధుల సముదాయాలను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అదనపు డైరెక్టర్ ఆర్కా చరణ్ దాస్, బిట్ల గంగన్న, డీపీఎం, ఏపీఎం, కోట సుదర్శన్, సీసీ విద్యాసాగర్, వీవోఏ గంగాధర్, గంగామణి, జిల్లా అధ్యక్షురాలు వనజ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

నార్నూర్: మండలంలోని బాబేఝరి గ్రామంలోని ముత్యాల బేయ్యే (పోచమ్మతల్లి) ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని తుడందెబ్బ మండలాధ్యక్షుడు కనక ప్రభాకర్, ఆదివాసీ సంఘాల నాయకులు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఆలయ అభివృద్ధితో పాటు సీసీరోడ్డు, షెడ్డు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెస్రం మానిక్‌రావు, రాము, మాన్కు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు

నార్నూర్: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ట్రాన్స్‌కో ఏడీఈ చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని రాజులగూడ, నార్నూర్, భీంపూర్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి విద్యుత్ మీటర్లు, స్తంభాలను పరిశీలించారు. ఎక్కడైన విద్యుత్ సమస్యలుంటే నేరుగా ఏఈ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. ఆయన వెంట విద్యుత్ సిబ్బంది విష్ణు రాథోడ్, తారా, రవి, తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి


ఇంద్రవెల్లి: దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా సోషల్ మీడియాలో కించపరుస్తూ పోస్టులు పెట్టిన ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామానికి చెందిన యువకుడిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ అధ్యక్షుడు సర్కలే శివాజీ డిమాండ్ చేశారు. గురువారం దళిత సంఘాల నాయకులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యావత్ దళిత జాతిని ఉద్దేశించి కించపరిచిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. ఖానాపూర్ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్‌వాగ్ దత్త, మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, నాయకులు జితేందర్, రజనికాంత్, బాపురావ్, నాగోరావ్, భారత్, ప్రేమ్, బాబు, రాందాస్, రోహిదాస్, విక్రం పాల్గొన్నారు.

ఒకే ప్లాట్.. రెండు పట్టాలు

- మామూళ్లు తీసుకొని ఇద్దరికి పట్టాలు
- ఆత్మహత్యకు యత్నిస్తున్న అసలు లబ్ధిదారులు



శ్రీనివాస్‌కు జారీ చేసిన పట్టా



మరో లబ్ధిదారురాలు కళావతి పేరిట జారీ చేసిన పట్టా

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని సర్వే నంబర్ 170 నిత్యం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతోంది. 2013లో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు అందించింది. ఒకే ప్లాట్‌పై రెండు పట్టాలు ఉండడంతో వివాదాలను రాజేస్తోంది. పట్టాలు ఇచ్చినా లబ్ధిదారులకు కాకుండా కొంత మంది అధికారులు డబ్బులు తీసుకొని అదే నంబర్‌తో మళ్లీ పట్టాలు జారీ చేయడం వివాదస్పదం అవుతోంది. ఒకొక్క పట్టాకి రూ. 1.50 లక్షల నుంచి రూ. 2 లక్షల వరకు వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈస్థలం తమదేనంటూ దొడ్డి దారిన పట్టాలు పొందిన వారు కబ్జాలకు పాల్పడుతున్నారు.

ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్న వైనం..
తమ ఇంటి స్థలాన్ని ఇతరులు కబ్జా చేసుకొని గుడిసెలు వేసుకుంటున్నారని తమకు న్యాయం చేయాలని అధికారులకు విన్నవించుకున్నా.. న్యాయం జరగకపోవడంతో అసలైన లబ్ధిదారులు ఆత్మహత్యయత్నాలకు పాల్పడుతున్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన చింతకుంటల్‌వార్ శ్రీనివాస్ అనే పట్టాదారుడు మావల తహసీల్దార్ కార్యాలయంలో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అంతకు ముందు మరో లబ్ధిదారుడు ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. అయితే ఇలా బయటకు వచ్చినా బాధితులు కొంత మంది అయితే బయటకు రాని పట్టాదారులు మరికొంత మంది ఉన్నట్లు తెలుస్తోంది. కొందరూ పైరవీకారులతో కలిసి పట్టాల అమ్మకాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమాలకు కారణమైన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

2013లో ఇంటి స్థలాలు పంపిణీ..
మావల మండలంలోని 170 సర్వే నంబర్‌లో 2013లో ప్రభుత్వం 1,296 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు జారీ చేసింది. కొన్ని సంవత్సరాల అనంతరం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను కోసం ప్రభుత్వం సుమారు 300లకు పైగా ప్లాట్‌లను లబ్ధిదారుల నుంచి రిటర్న్ తీసుకుతుంది. ప్రభుత్వం జారీ చేసిన పట్టాల కంటే అధికంగా పట్టాలు ఉండడంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ఒక ప్లాట్‌కు ఒక పట్టా ఇవ్వాల్సిన అధికారులు ఒకరికి తెలియకుండా మరొకరికి పట్టాలు ఇస్తున్నారు. అసలైన పట్టాదారులు పట్టా తమ పేరిట ఉందని తహసీల్దార్ కార్యాలయం, పోలీసుల చుట్టూ, కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలకు దిగుతున్నారు.

రీ సర్వే చేస్తాం
మావల మండలంలోని సర్వే నంబర్ 170లో 10 ఏళ్ల కిందట పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. ఆ సమయంలోనే ఒక్కొక్క ప్లాట్‌కి రెండు పట్టాలు జారీ చేశారు. దళారులు అక్కడి ప్లాట్‌ను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంది. ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తే రీ సర్వే చేయడానికి సిద్ధంగా ఉన్నాం.
– వనజారెడ్డి, తహసీల్దార్, మావల

‘అభివృద్ధికి నోచుకోని ఏజెన్సీ గ్రామాలు’



మాట్లాడుతున్న మెస్రం జంగుబాబు

ఇచ్చోడ: ఏజెన్సీ గ్రామాలు అభివృద్ధికి నోచుకోడం లేదని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి మెస్రం జంగుబాబు అన్నారు. గురువారం సిరిచేల్మ గ్రామంలో గ్రామస్తులతో కలిసి మాట్లాడారు. ఏజెన్సీలో గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదన్నారు. సీసీరోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఆరోపించారు. అర్హులైన వారికి దళితబంధు ఇవ్వకుండా అనర్హులకు పథకం వర్తింపచేస్తున్నారని మండిపడ్డారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, మునేశ్వర్ గౌతం, మహేశ్, మనోజ్ పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి



నేరడిగొండ: మాట్లాడుతున్న వైద్యులు

నేరడిగొండ: గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యులు ఎండీ సద్దాం, వెంకటేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆశ వర్కర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. చిన్నారులకు రోగనిరోధక టీకాలు వేయించాలన్నారు. సమావేశంలో హెచ్ఈవో హరికుమార్ గౌడ్, మండల సూపర్‌వైజర్ రాంనరేష్, ఫార్మాసిస్టులు నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు: గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మండల వైద్యాధికారి శ్రీకాంత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు హరీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా హిమబిందు
ఇచ్చోడ: మండలంలోని నర్సపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిగా హిమబిందు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆమెకు స్థానిక వైద్య సిబ్బంది పుష్పగుచ్ఛం అందచేశారు. హిమబిందు మాట్లాడుతూ.. గతంలో కాంట్రాక్ట్ వైద్యాధికారిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రభుత్వం రెగ్యులర్ వైద్యాధికారిగా బాధ్యతలు అప్పగించిందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశాన్ని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నాయకులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో ఈనెల 27న బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డాతో బూత్‌లెవల్ వర్చువల్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు శ్రీరాం చక్రవర్తి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రాధాకృష్ణ ఆలయంలో ఏర్పాటు చేసిన మండలస్థాయి సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్రంలో దొరల పాలనను అంతమొందించి బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు మరప రాజు, పెంబి జెడ్పీటీసీ జానుబాయి, ఇంద్రవెల్లి వైస్ ఎంపీపీ పద్వాల్ గోపాల్‌సింగ్, పడాల రాజశేఖర్, దీపక్‌సింగ్ షేకవత్, ఆరెల్లి రాజలింగు పాల్గొన్నారు.

సులభమైన అభ్యసనానికి టీఎల్‌ఎం



బోధనోపకరణాలు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

బజార్‌హత్నూర్: తరగతి గదిలో విద్యార్థులకు సులభమైన అభ్యసనానికి టీఎల్‌ఎం (టీచింగ్ లర్నింగ్ మెటీరియల్) ఎంతో ఉపయోగపడుతుందని ఎంఈవో శ్రీకాంత్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఉపాధ్యాయుల తయారు చేసిన ఉపకరణలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మల్లేపూల నర్సయ్య, ఎంపీపీ అజాడే జయశ్రీ, తహసీల్దార్ గంగాధర్, ఎంపీడీవో చౌహాన్ రాధ, వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ప్రత్యూష, కిషన్‌గుప్త, బాపురావ్, విద్యాసాగర్, చంద్రకాంత్, చందన్ బాబు, విజయ్‌శేఖర్, భూమేష్ పాల్గొన్నారు.

నేరడిగొండ: విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించేందుకు టీఎల్‌ఎం మేళా దోహదపడుతుందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన మేళాను సందర్శించారు. ఉపాధ్యాయులు బోధనోపకరణాలతో విద్యార్థులకు పాఠాలు చెబితే వారికి సులువుగా అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, ఎంఈవో భూమారెడ్డి, సర్పంచ్ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు



తాంసి: వాహనాలు తనిఖీ చేస్తున్న ఏఎంవీఐ

బోథ్: వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపొద్దని బోథ్ ఎస్సై రవీందర్ సూచించారు. గురువారం మండలంలోని పొచ్చర క్రాస్‌రోడ్డు వద్ద సాయంత్రం వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాంసి: వాహనదారులు నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి అన్నారు. గురువారం భీంపూర్ మండలంలోని అంతర్‌రాష్ట్ర రహదారిపై ఆర్టీసీ విజిలెన్స్ ఎస్సై నగేష్‌తో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని మూడు వాహనాలను సీజ్ చేశారు. వాహనదారులు తమ వాహనాలకు ఇన్సూరెన్స్, ట్యాక్స్, ఫిట్‌నెస్ చెల్లించి ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. కానిస్టేబుల్ కిష్టయ్య, సిబ్బంది అశోక్, శంకర్, కేశవ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని ఏఎస్సై లక్ష్మణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు వెంట వాహన పత్రాలు ఉంచుకోవాలన్నారు. నిబంధనలు పాటించకపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు



వేణుగోపాలాచారితో గ్రామస్తులు

తలమడుగు: తెలంగాణ నీటి పారుదల కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ చారిని హైదరాబాద్‌లో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జీవన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లింగారెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బోథ్: తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వేణుగోపాలాచారి ప్రమాణ స్వీకారోత్సవాన్ని గురువారం హైదరాబాద్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని పొచ్చర మాజీ సర్పంచ్ దివాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మేరుగు జనార్ధన్ రెడ్డి, ఏనుగు రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

ఉట్నూర్‌రూరల్: ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఆదివాసీ భారత్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గెడాం మనోహర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. ఐటీడీఏ ద్వారా అమలు అవుతున్న పథకాలను అర్హులైన గిరిజనులకు అందేలా చూడాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర లీగల్ అడ్వైజర్ జాదవ్ సిమానాయక్, మండల అధ్యక్షుడు అమృత్, మల్లేశ్, ఎల్లన్న, భూమన్న, రాజారాం, భీంరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే స్నేహభావం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ

నేరడిగొండ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని జెడ్పీటీసీ అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని చిన్న బుగ్గారంలో గురువారం ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్‌లతో కలిసి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతీ సంవత్సరం పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బుగ్గారం సర్పంచ్ జాదవ్ సుభాష్, నేరడిగొండ ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, రాథోడ్ లింబాజి, పవార్ విలాస్, సోమేశ్, రోహిదాస్ పాల్గొన్నారు.

నార్నూర్: గాదిగూడ మండలంలోని మేడిగూడ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం వైస్ ఎంపీపీ యోగేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. యువతకు క్రీడలతో పాటు చదువులో రాణించాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పింఛన్ ఇప్పించండి సారూ..

ఉట్నూర్‌రూరల్: మండలంలోని హోల్యాడి గ్రామానికి చెందిన తుకారాంకు పింఛన్ ఇవ్వాలని నాయకుడు నందు చందేకర్ డిమాండ్ చేశారు. చిన్నతనం నుంచి తుకారాం దివ్యాంగుడని, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పింఛన్ ఇప్పించాలని కోరారు.

జాతీయ వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఎంపీపీ

బోథ్: ఢిల్లీలో గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ జాతీయ వర్క్‌షాప్‌లో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ గురువారం పాల్గొన్నారు. ఈవర్క్‌షాప్‌లో పంచాయతీల అభివృద్ధి, తెలంగాణ రాష్ట్రం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

రక్తదాన శిబిరం విజయవంతం చేయండి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించే మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్‌లో గురువారం మాట్లాడారు. పట్టణంలోని సెంట్రల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తామన్నారు. యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సొసైటీ ప్రతినిధులు సాబిర్ హుస్సేన్, ఆసిఫ్ అలీ, దమ్మ కీర్తి, మహేందర్, శ్రీకాంత్, వర్మా, హుస్సేన్ పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమ స్థానం

గుడిహత్నూర్: జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌లో మండలంలోని తోషం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.మహేష్ ప్రదర్శించిన ఈజీ హ్యాండ్ వాషింగ్ విత్ ఔట్ టచింగ్ ట్యాప్ ప్రదర్శనకు ప్రథమ స్థానం లభించింది. దీంతో పాఠశాల హెచ్ఎం అభిమాన్, ప్రదర్శనకు సహకరించిన జీవశాస్త్ర ఉపాధ్యాయడు విఠల్ మహేష్‌ను అభినందించి సన్మానించారు.

పనులు పూర్తి చేయాలి

బోథ్: మండలంలోని పార్డి(బి) గ్రామాన్ని జిల్లా విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ గురువారం సందర్శించారు. గ్రామంలో శ్మశాన వాటిక, డంపింగ్ యార్డుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. నర్సరీ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మారుతి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఇంద్రవెల్లి: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల బృందం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నిజాంగూడలో అవగాహన కల్పించారు. పారిశుధ్యం, రక్తహీనత, బేటీ పడావో బేటీ బచావో, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, కంటి వెలుగు పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీం లీడర్ గోడం ఆశిష్, కళాకారులు వెంకట్‌రావ్, రాథోడ్ శంకర్, కుమ్ర నగేష్, ఆత్రం గోవింద్, నాగరాజు, చాహకటి రవి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భూమిపూజ
బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో మల్లన్న యాదవ సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రూ. 5 లక్షలు మంజూరు చేయించారు. దీంతో గురువారం బీఆర్ఎస్ నాయకులు సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామల రమేష్, ఉప సర్పంచ్ రమేష్, బీరం రవియాదవ్, గంగయ్య, ఊషన్న, రామకృష్ణ, భూమన్న, పోశెట్టి, అశోక్, బుచ్చన్న, బీరం రవీందర్, రమణ, దేవన్న, నర్సయ్య పాల్గొన్నారు.

రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు సన్మానం
ఆదిలాబాద్‌అర్బన్: బంజారా యువసేన సంఘం ఆధ్వర్యంలో రిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతికుమార్ ఆడేను సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సంజీవ్ నాయక్ మాట్లాడుతూ.. క్రాంతికుమార్ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో చౌహాన్. దయాకర్, సావిత్రి, సుస్మిత, నరేష్, విఘ్నేశ్, భీంరావ్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ
బోథ్: మండలంలోని గుర్రాలతండా గ్రామానికి చెందిన కటక్‌వాల్ తుకారాం ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర అధ్యాపకులు సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, జిల్లా కార్యదర్శి రంజిత్, శ్రీకాంత్, సచిన్, ప్రశాంత్, రవికాంత్, శ్రీధర్ పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల అందజేత
బోథ్: మండలంలోని సొనాల గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి సాయికృష్ణ రెడ్డి గురువారం టివిటిపల్లె, పార్డి (బి), కోట (కె), గుర్రాలతండా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో ఇర్ల అఖిల్, కార్తీక్ రెడ్డి, సాయిప్రసాద్, యువకులు పాల్గొన్నారు.

శబరిమలైకి బయల్దేరిన అయ్యప్ప స్వాములు
నేరడిగొండ: మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

పాఠశాలకు మైక్‌సెట్ విరాళం
నేరడిగొండ: మండలంలోని తర్నం(కె) ఎంపీయూపీఎస్ పాఠశాలకు కోర్టు కానిస్టేబుల్ రాథోడ్ మోహన్ మైక్‌సెట్‌ను గురువారం విరాళంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంటే రవికుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విశాల్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్, అల్లూరి శివారెడ్డి, బాపురావ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధుల విడుదలపై హర్షం
ఉట్నూర్‌రూరల్: న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని నాల్గోవ తరగతి దినసరి ఉద్యోగులు దీక్షలు చేపట్టగా.. ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇదే తరహాలో తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆర్ఎస్ శంకర్, రాజన్న, నసీరొద్దీన్, బాపురావు, రాము, మానిక్‌రావు, నర్సింలు, రమేశ్, అంజనబాయి, శాంతబాయి పాల్గొన్నారు.

‘పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి’
బోథ్: నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుమేర్ పాషా అన్నారు. పాఠశాలల్లోని ఉపాధ్యాయ ఖాళీల్లో విద్యా వలంటీర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఎంఈవో కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. కార్యాలయంలో ఎవరూ లేకపోవడంతో ఎంఈవో కుర్చీకి వినతిపత్రం అందజేశారు.

పీసీసీ అధ్యక్షుడిని కలిసిన నాయకులు
బోథ్: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఇందులో ఆడె గజేందర్, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మహమూద్, మహేందర్, నారాయణ రెడ్డి, ఇమామ్, ముస్తఫా, కొత్తూరి లక్ష్మణ్, భీమన్న, గంగారెడ్డి, బాబా, హబీబ్ పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం కార్యవర్గం

బోథ్: మండలంలోని ధన్నూర్ గ్రామంలో పద్మశాలి సంఘం కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు ఆసాల సదాశివ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామల సంతోష్, ఉపాధ్యక్షుడిగా వడ్ల కొండ మల్లన్న, ప్రధాన కార్యదర్శిగా కొండ ఎర్రన్న, సలహాదారులుగా శ్రీరాంశంకర్, వెంకట రమణలను ఎన్నుకున్నారు.

తాంసి: విశ్వకర్మ మండల నూతన కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ గ్రామాల నుంచి విశ్వకర్మలు తరలివచ్చారు. మండల అధ్యక్షుడిగా శ్రీపాద సుభాష్, ప్రధాన కార్యదర్శిగా విలాస్, కోశాధికారిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా బాలకిష్టు, సభ్యులుగా సత్యనారాయణ, శేషన్న, కిషన్‌లను ఎన్నుకున్నారు.